

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
అల్లూరి సీతారామరాజు జిల్లా

సోమవారం, 25 ఆగస్టు 2025

8 పేజీలు


## కూటమి ప్రభుత్వంలో సమపాళ్లలో

# సంక్షేమం, అభివృద్ధి

- రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్
- 59 మందికి రూ.29.72 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు, ఎల్ వోసీ పత్రాలు పంపిణీ
- ఇప్పటివరకు నిడదవోలు నియోజకవర్గంలో సీఎం సహాయ నిధి క్రింద 294 మందికి రూ.2.44 కోట్ల లబ్ధి చేకూర్చామని మంత్రి దుర్గేష్ వెల్లడి
- సూపర్ సిక్స్ సూపర్ సక్సెస్ అయిందన్న మంత్రి దుర్గేష్
- పారదర్శక విధానంలో, సంతృప్తస్థాయిలో పెన్షన్లు పంపిణీ.. ఉచిత బస్సు ప్రయాణంపై మహిళలు, అన్నదాత సుఖీభవతో రైతాంగం సంతృప్తిగా ఉన్నారని స్పష్టం
- 25 నుండి కొత్త రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియ ఉంటుందన్న మంత్రి కందుల దుర్గేష్
- నిడదవోలును సమగ్రాభివృద్ధి చేసేందుకు కట్టుబడి ఉన్నామన్న మంత్రి దుర్గేష్
- కూటమి ప్రభుత్వంపై ప్రతిపక్షం చేస్తున్న దుష్ప్రచారాన్ని ఖండించిన మంత్రి దుర్గేష్





**ఉభయ గోదావరి జిల్లాల సూర్య బ్యూరో** : కూటమి ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమం, చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలతో ప్రజలంతా సంతోషంగా ఉన్నారని, సూపర్ సిక్స్ సూపర్ సక్సెస్ అయిందని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. ఆదివారం నిడదవోలులోని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మంత్రి కందుల దుర్గేష్ సూపర్ సిక్స్ పథకాల అమలు తీరు, నిడదవోలు సమగ్రాభివృద్ధికి తీసుకుంటున్న చర్యలపై మాట్లాడారు. సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను సమపాళ్లలో అమలు చేస్తున్న కూటమి ప్రభుత్వంపై ప్రతిపక్షం చేస్తున్న దుష్ప్రచారాన్ని తీవ్రంగా ఖండించారు. అంతకు ముందు ఎంపీడీవో కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.

**-నిడదవోలు నియోజకవర్గంలో 59 మందికి రూ.29.72 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు,ఎల్‌వోసీ పత్రాలపంపిణీ : మంత్రి కందుల దుర్గేష్**

నిడదవోలు నియోజకవర్గంలో అనారోగ్యం బారిన పడిన 59 మందికి రూ.29,72,186 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు, ఎల్ వోసీ పత్రాన్ని మంత్రి కందుల దుర్గేష్ స్వయంగా అందించారు. అందులో 58 మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు, ఒకరికి రూ.2 లక్షల విలువైన ఎల్.వో.సీ పత్రాన్ని

- తరువాయి 2లో..

## మత్స్యకారులకు అండగా ఉంటా

- కాకినాడ ఎంపీ ఉదయ్ శ్రీనివాస్






**కాకినాడ,మేజర్‌న్యూస్:**కాకినాడ జిల్లాలో మత్స్యకారులకు ఏ కష్టం వచ్చినా అండగా ఉండడంతో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందేలా తన వంతు కృషి చేస్తానని కాకినాడ పార్లమెంటు సభ్యులు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్‌స్పష్టంచేశారు. పిఠాపురం నియోజవర్గం యు.కొత్తపల్లి మండలానికి చెందిన మత్స్యకార సంఘాల నాయకులు ఎంపీ ఉదయ్ శ్రీనివాస్‌తో భేటీ అయ్యి పలు సమస్యలపై చర్చించారు.

- తరువాయి 2లో..

## మౌలిక సదుపాయాలపై ప్రధానంగా దృష్టి సారించాలి



-రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి.నారాయణ

-రుడా మాస్టర్ ప్లాన్, గోదావరి పుష్కరాలపై సమీక్ష

**ఉభయ గోదావరిజిల్లాల సూర్యబ్యూరో :** రాజమండ్రి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ పరిధిలో మౌలిక వసతుల అభివృద్ధికి అధికారులు ప్రాధాన్యం ఇవ్వాలని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి.నారాయణ అన్నారు. నగరపాలక సంస్థ కార్యాలయంలో ఆదివారం రుడా మాస్టర్ ప్లాన్, గోదావరి పుష్కరాలపై జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతితో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా అధికారులు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ లో రుడా ప్రతిపాదిత అంశాలపై వివరించారు. 3,156 చదరపు కిలో మీటర్ల విస్తీర్ణంతో మాస్టర్‌ప్లాన్ రూపొందించవలసి

- తరువాయి 2లో..



## భవన నిర్మాణం ప్రకారం ఆస్తి పన్ను ఉండాలి..

- జిల్లా కలెక్టర్, కమిషనర్ పి.ప్రశాంతి

**రాజమహేంద్రవరం, మేజర్‌న్యూస్ :** నగరంలో ప్రతి ఇంటికి ఆస్తి పన్ను విధిగా ఉండాలని,భవన నిర్మాణం అనుమతి ప్రకారంమాత్రమే నిర్మాణాలు ఉండాలని జిల్లా కలెక్టర్, కమిషనర్ (ఎఫ్.ఎ.సి.) పి.ప్రశాంతి అన్నారు.ఆదివారం విద్యానగర్, వీవర్స్ కాలనీ, తాడితోటలోని కరుణ శ్రీ ఆస్పత్రి,జేఎన్ రోడ్డులోని సాల్ట్ హాస్పిటల్,ఏవీఏ రోడ్డులోని పాంటలూన్స్ సహా పలు భవనాలను ఆమె పరిశీలించారు. ఆమోదం పొందిన ప్లానింగ్ కు అనుగుణంగా నిర్మాణాలు చేపట్టాలని, ఏమైనా వ్యత్యాసం ఉన్నట్లయితే తగు చర్యలు తీసుకోవాలని టౌన్ ప్లానింగ్ అధికారులకు సూచించారు. అలాగేసచివాలయ పరిపాలన కార్యదర్శులు ఉదయం 8 గంటల నుండి ఫీల్డ్‌లోకి వెళ్లి అండర్ అసెస్మెంట్, అన్ అసెస్మెంట్ మరియు ఖాళీ స్థలాలను గుర్తించి

- తరువాయి 2లో..

## సెప్టెంబర్ 21న ఉప్పాడలో నిరాహార దీక్షకు అనుమతి ఇవ్వండి..

తెలుగు జనతా పార్టీ అధ్యక్షుడు పెద్దింశెట్టి
తీర ప్రాంతానికి రక్షణ చర్యలు చేపట్టండి : పెద్దింశెట్టి
యు.కొత్తపల్లి ఎస్ఐకు వినతిపత్రం ఇచ్చిన
మత్స్యకార సంఘ నాయకులూ ..
సముద్రానికి తాత్కాలికంగా మరమ్మతులు చేపట్టండి
సముద్రపు పోటుతో మాయాపట్నం మాయమైపోతుంది.
ఉప్పాడకు గట్టు వేయండి...
కరప మండలం ఉప్పలంక నుండి,తొండంగి మండలం
అద్దరిపేట వరకు ఉన్న 67 గ్రామాల మత్స్యకారులకు
11,500 రూపాయిలు ఇవ్వాలని...
సముద్రంలో వేటకు వెళ్ళే ప్రతీ మత్స్యకారునికి
50,00,000 లక్షల రూపాయిలు జనరల్ ఇన్సరెన్స్ ఇవ్వాలి..




**ఉభయగోదావరి జిల్లాల సూర్య బ్యూరో :** కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం యు కొత్తపల్లి మండలం సముద్రానికి ముందుకు రాకుండా తక్షణమే అడ్డుగట్టు వేయాలని లేనిచో గ్రామాలు జలమయం అయ్యే పరిస్థితి ఏర్పడుతుందని ఇందులో భాగంగా మత్స్యకారులతో కలిసి సెప్టెంబర్ 21న ఉప్పాడలో నిరాహార దీక్షకు పరిమిషన్ ఇవ్వండి అని ఈరోజు యు. కొత్తపల్లి పోలీస్ స్టేషన్లో ఎస్ఐకి తెలుగు జనతా పార్టీ అధ్యక్షులు, బీసీ నాయకులు పెద్దింశెట్టి వెంకటేశ్వరరావు వినతిపత్రం ఇచ్చారు అనంతరం పత్రిక సమావేశం

- తరువాయి 2లో..

# కూటమి ప్రభుత్వంలో సమపాళ్లలో సంక్షేమం, అభివృద్ధి

మొదటిపేజి తరువాయి

అందించామన్నారు. ఇప్పటివరకు నిడదవోలు నియోజకవర్గంలో సీఎం సహాయ నిధి క్రింద 294 మందికి రూ.2 కోట్ల 45 లక్షల మేర లబ్ధి చేకూర్చామని మంత్రి దుర్గేష్ వెల్లడించారు. ఆపన్నులకు "కూటమి ప్రభుత్వం సీఎం సహాయనిధి ద్వారా ఆపదలో ఉన్నవారికి నిరంతర ఆర్థిక సహాయం అందిస్తోందన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం గా ముందుకు తీసుకెళ్తున్న సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌లకు మంత్రి దుర్గేష్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

**-దివ్యాంగుల పెన్షన్ల తొలగింపులో అర్హులెవరూ ఆందోళన చెందవద్దు : మంత్రి కందుల దుర్గేష్**

పెద్దఎత్తున దివ్యాంగుల పెన్షన్లు తొలగిస్తున్నారంటూ జరుగుతున్న ప్రచారాన్ని మంత్రి దుర్గేష్ ఖండించారు. కుల, మత, పార్టీ, ప్రాంత, వర్గాలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ పారదర్శక విధానంలో సంతృప్త స్థాయిలో పెన్షన్లు అందించాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమన్నారు. ఒకవేళ పొరపాటున అర్హులెవరికైనా పెన్షన్ తొలగిస్తే మళ్లీ ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటానన్నారు. ఈ విషయంలో అర్హులెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసానిచ్చారు. కొందరు ఎలాంటి వైకల్యం లేకుండా అన్ని విధాలా పూర్తి ఆరోగ్యవంతులుగా ఉండికూడా పెన్షన్ పొందుతున్నట్లు పరిశీలనలో తేలిందన్నారు. అటు వంటి వారికి చెక్ పెడతామన్నారు. ఇదే విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడా స్పష్టం చేశారన్నారు. గతంలో కొందరు అనర్హులు సంక్షేమ పథకాలు ప్రయోజనం పొందారని, అటువంటి వారికి చెక్ పెట్టడం జరుగుతుందన్నారు.

**-ఆగస్టు 25 నుండి కొత్త రేషన్ కార్డుల పంపిణీ: మంత్రి కందుల దుర్గేష్**

ఆగస్టు 25 నుండి ప్రజలకు క్యూఆర్ కోడ్‌తో ఉన్న స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్నట్లు మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. ఈ కార్డులు గతంలో మాదిరి పెద్ద పుస్తకాల్లా కాకుండా"ఏటీఎంకార్డు" తరహాలో స్మార్ట్ కార్డులు రాజముద్రతో ఉంటాయన్నారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా కార్యక్రమంగా నిడదవోలు నుండి ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు.

**-వరదలపై ప్రతిపక్షం చేస్తున్న ఆరోపణలు అర్థం పర్థం లేనివి: మంత్రి కందుల దుర్గేష్**

రాష్ట్రంలో హుద్ హుద్, తిత్లీ తదితర తుఫాన్‌లు, విజయవాడ బుడమేరుకు భారీ వరదలు వచ్చిన సమయంలో సమర్థవంతం గా ఎదుర్కొనే నాయకత్వం చంద్రబాబునాయుడు రూపంలో ఏపీలో ఉందని మంత్రి దుర్గేష్ అన్నారు. రాజధాని అమరావతి వరదలకు మునిగిందంటూ ప్రతి పక్షాలు నేతలు అర్థం పర్థం లేని ఆరోపణలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మునిగిపోయింది రాజధాని కాదు నవరత్నాల పార్టీ అని ఎద్దేవా చేశారు. ఒకవేళ ఆ పరిస్థితి వస్తే ఎదుర్కొనే సమర్థవంతమైన నాయకత్వం ఏపీకి ఉందని స్పష్టం చేశారు.

**-సూపర్ సిక్స్ సూపర్ సక్సెస్: మంత్రి కందుల దుర్గేష్**

కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ లో భాగంగా ఒక్కో హామీని నెరవేరుస్తుందని మంత్రి దుర్గేష్ వివరించారు. ఇటీవల కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఉచిత బస్సు ప్రయాణం పథకంపై బురదజల్లడానికే వైసీపీ నేతలు అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారే తప్ప ఏనాడైనా ఉచిత బస్సు పథకం అమలు చేయాలని ఆలోచించిరా..? అని మంత్రి కందుల దుర్గేష్ ప్రశ్నించారు. ఉచిత బస్సు ప్రయాణం 5 కేటగిరి బస్సులకే వర్తింపజేయడంపై స్పష్టతనిచ్చారు. ఎక్కువ మంది మహిళలకు ఉపయోగపడే బస్సుల్లోనే పథకం అమలు చేస్తున్నామన్నారు. ఇప్పటికే 'దీపం-2 పథకం' ద్వారా రెండు విడతల్లో మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేశామన్నారు.

కేంద్ర ప్రభుత్వ సహకారంలో ఏపీలో పర్యాటక రంగం సమగ్ర అభివృద్ధి జరుగుతుందన్నారు. రాష్ట్రానికి పెట్టుబడులు వెల్లువలా వస్తున్నాయని తెలిపారు. స్వంత డబ్బులతో వరలక్ష్మి వ్రతానికి మహిళలకు చీరలిచ్చే సత్సంప్రదాయానికి పిఠాపురం నియోజకవర్గంలో బాటలు వేసిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు ప్రజానీకం తరపున మంత్రి దుర్గేష్ కృతజ్ఞతలు తెలిపారు. చీరె, సారెలతో వరలక్ష్మీ వ్రతాన్ని అద్భుతంగా నిర్వహించుకునేలా చేసిన డిప్యూటీ సీఎంకు మహిళాలోకం ధన్యవాదాలు తెలిపిందని గుర్తుచేశారు.

-అభివృద్ధి పథంలో నిడదవోలు:మంత్రి దుర్గేష్

నిడదవోలు నియోజక వర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు ఎమ్మెల్యేగా, మంత్రిగా సంపూర్ణ కృషి చేస్తున్నానన్నారు. రాష్ట్రస్థాయిలో ఏ కార్యక్రమం మొదలుపెట్టినా తొలుత నిడదవోలులో అమలయ్యేలా చర్యలు తీసుకుంటున్నానన్నారు. రోడ్ల విషయంలో టెండర్లు ఖరారు అయ్యేందుకు ఆలస్యం అయిందని చెబుతూ రెండు మూడు రోజుల్లో ప్రక్కిలంక రోడ్డుకు టెండర్ ఖరారు అవుతుందన్నారు. అదే విధంగా కానూరు నుండి నిడదవోలుకు సిమెంట్ రోడ్డు వేయనున్నామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో సైతం సీసీ రోడ్లు వేసి లింక్ రోడ్ల పూర్తికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. రాబోయే రోజుల్లో నిడదవోలు నియోజకవర్గ సంపూర్ణ అభివృద్ధికి నిధులు తీసుకొస్తామని మంత్రి కందుల దుర్గేష్ హామీ ఇచ్చారు.

# సెప్టెంబర్ 21న ఉప్పాడలో నిరాహార దీక్షకు అనుమతి ఇవ్వండి..

మొదటిపేజి తరువాయి

నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరప మండలం ఉప్పలంక నుండి, తొండంగి మండలం అద్దరిపేట వరకు ఉన్న 67మత్స్యకార గ్రామాలు ఉన్నాయన్నారు...కానీ ఈనాడు వాళ్ల పరిస్థితి చాలా ఘోరాతి ఘోరంగా ఉందని మత్స్య సంపద లేక అల్లాడిపోతున్నారని వారిని వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా తీరప్రాంతాలైన ఉప్పాడ మాయపట్నం, సూరాడపేట, కోనపాపపేట గ్రామాలు సముద్ర కోతకు గురవుతున్నాయని ఇప్పటికే కొన్ని వందల ఇల్లు జలమయం అయ్యాయని వాటిని పట్టించుకునే నాధుడు లేడని తక్షణమే ప్రభుత్వం తాత్కాలికంగా మారామత్తులు చేపట్టాలని. లేనిచో సెప్టెంబరు 21వ తారీఖున మత్స్యకార సోదరులతో ఉద్యమిస్తామని ఆయన హెచ్చరించారు. ప్రతి మత్స్యకారుల కుటుంబానికి 11,500 రూపాయలు గౌరవ వేతనం ఇవ్వాలని యాభై లక్షల రూపాయలు జనరల్ ఇన్సూరెన్స్, కాకినాడ జిల్లాలో ఉన్న యువతి, యువకులకు కాకినాడ జిల్లాలోని ఫ్యాక్టరీ,ఆయిల్ కంపెనీలో 20 శాతం ఉద్యోగాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. దీనిపై తక్షణమే జిల్లా కలెక్టర్ , ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాలన్నారు...బీచ్ రోడ్డుకి మరమ్మత్తులు చేపడుతున్నారు అదే విధంగా సముద్రము కోతకు గురవుతున్న గ్రామాలకు అడ్డుగట్టు వేయాలని ఆయన కోరారు. గ్రామాల్లో ఓ మోస్తారు వర్షంపడితే చాలు అలజడి మొదలవుతుంది. ఇక తుపాను హెచ్చరిక వెలువడిందంటే చాలు అ ప్రాంత ప్రజలు గజగజ వణికిపోతారు. సునామీలను తలపించేలా ఎగిసిపడే అలలు, బలమైన ఈదురు గాలులు ఆ పల్లెల జనాలకు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నాయిని.సముద్రమే జీవనాధారమైన అక్కడి ప్రజలకు ఆ సముద్రమే వారికి ఇళ్లు లేకుండా చేస్తుంది. ఇళ్లు, బడులు, గుడులు, , వందల ఎకరాల పంట పొలాలు, గ్రామాల్లోని ప్రధాన కట్టడాలు సాగర గర్భంలో మునిగిపోతాయి. అక్కడి మత్స్యకారులకు నివాసాలు లేకుండా చేసి నిరాశ్రయులుగా మారుస్తుందిని. సముద్ర కోత ఉప్పాడ, కోనపాపపేట తీరాల్లోని 8 గ్రామాలకు చెందిన ప్రజలకు కొన్ని సంవత్సరాలుగా అంతులేని వ్యథనే మిగుల్చుతుందినిపెద్దింశెట్టి వెంకటేశ్వరరావు తెలిపారు... సముద్రం గర్భంలో కలిసిపోతున్న భూమి ఉప్పాడ కొత్తపల్లి మండలం సుబ్బంపేట నుంచి కోనపాపపేట వరకు 15 కిలోమీటర్ల మేర తీర ప్రాంతం ఉంది. తీరాన్ని ఆనుకొని సుమారు 25వేల మంది ఉంటున్నారు. వీరిలో 16 వేల మత్స్యకారులు నివసిస్తున్నారు. సుబ్బంపేట, ఉప్పాడ, జగ్గరాజుపేట, మాయాపట్నం, అమీనాబాదు, మూలపేట, కోనపాపపేట, సూరాడపేట గ్రామాలకు చెందిన ప్రజలు తీరంలో అనాదిగా సముద్రంపై జీవిస్తున్నారు.చేపల వేటతో పాటు ఆయా గ్రామాల్లో పంటలు పండించే వారు. ఇప్పుడు ఆ భూమి అంతా సముద్రం గర్భంలో కలిసిపోయిందిని. ఉప్పాడ తీరంలో సముద్రం ఏడాది పొడవునా అల్లకల్లోలంగా ఉంటుంది. అలలు ఉవ్వెత్తున ఊళ్ల మీదకు ఎగిసిపడుతుంటాయి. దీంతో జనావాసాలు చాలా ఇబ్బంది పడుతున్నారని వారిని కాపాడే బాధ్యత మనందరిపై ఉందని తక్షణమే ప్రభుత్వం స్పందించి వారికి తగిన న్యాయం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యాక్రమంలో మత్స్యకారులు నక్క పాల్ రాజు,పెరుమాళ్ళ పోలయ్య,దోనె జోష,పిరమళ్ళ కాశీ,కౌవురు సింహాద్రి,గోసల లాజరు,మల్లె విజయ్,బండి చిన్న,మొస రాము,కోవిరి శివ, గంప్పల లాజరు,నక్క రాజు,మల్లె కిషోర్,మోస ఎసిబు,రామిశెట్టి రాము తోపాటు మత్స్యకార సంఘ నాయకులూ,బిసి సంఘ నాయకులూ పిల్లి శ్రీను,తాతపూడి శ్రీను,ఎస్ సి నాయకులూ నాడే రమణ పలువురు మత్స్యకారులు పాల్గొన్నారు...

# మత్స్యకారులకు అండగా ఉంటా

మొదటిపేజి తరువాయి

యు.కొత్తపల్లి మండలం ఉప్పాడ, అమీనాబాద్, కోనపాప పేట,మూలపేట తదితర గ్రామాలు చెందిన మత్స్యకారులు వేటకు వెళ్లికృష్ణా జిల్లా పెడన నియోజకవర్గం,చిన గొల్లపాలెం మరియు డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా అంతర్వేది నరసాపురం ప్రాంతాల వద్ద తమ మత్స్యసంపదను అన్‌లోడింగ్ చేసుకుంటుంటే స్థానిక మత్స్యకారులు అభ్యంతరం వ్యక్తంచేస్తూ ఇబ్బందులకు గురిచేస్తు న్నారని మొరపెట్టుకున్నారు దీనిపై తక్షణమే స్పందించిన ఆయన మచిలీపట్నం ఎంపీ బాలసౌరి, రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ లతో ఫోన్లో మాట్లాడి అక్కడికక్కడే సమస్యను పరిష్కరిం చారు. అలాగే యు.కొత్తపల్లి మండలం, అమీనాబాద్ హార్బర్ వద్ద రోడ్డును నిర్మించాలని మత్స్యకార నాయకులు విజ్ఞప్తి చేయగా, ఎంపీ లాడ్స్ నిధులతో అభివృద్ధి చేస్తానని ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్, కాకినాడ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు తుమ్మల బాబు, మత్స్యకార సంఘాల నాయకులు గంటా విజయ్ కుమార్, నక్కా చినబాబు, సురాడ నాగేశ్వరరావు, మరడ కొండయ్య,చోడిపల్లిచిట్టిబాబు,ముడి జగన్నాథం పాల్గొన్నారు.

# మౌలిక సదుపాయాలపై ప్రధానంగా దృష్టి సారించాలి

మొదటిపేజి తరువాయి

ఉండగా.. ప్రస్తుతం 1,005 చదరపు కిలోమీటర్లతో మాస్టర్ ప్లాన్ డ్రాఫ్ట్ సిద్ధంగా ఉన్నట్లు అధికారులు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. మిగిలిన ప్రాంతాలను కూడా అనుసంధానం చేస్తూ సమగ్ర మాస్టర్‌ప్లాన్ రూపొందించాలని ఈ సందర్భంగా మంత్రి ఆదేశిం చారు. మాస్టర్ ప్లాన్‌పై ఉన్న అభ్యంతరాలను నోటిఫై చేయాలన్నారు. రుడా పరిధిలోని పంచాయతీలు, మునిసిపాలిటీల పరిధిలో ప్రధానంగా కనీస మౌలిక సదుపాయాలైన రోడ్లు, డ్రైనేజీ, త్రాగునీరు, వీధి దీపాలపై దృష్టి సారించాలని సూచించారు. ఏ పంచాయతీ, ఏ మునిసిపాలిటీ నుంచి వచ్చే ఆదాయాన్ని కచ్చితంగా అవే పంచాయతీలు, మునిసిపాలిటీల అభివృద్ధికే ఖర్చు చేయాలని స్పష్టం చేశారు. రుడా పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు భూములను గుర్తించి ల్యాండ్ బ్యాంక్ ను సిద్ధం చేసుకోవాలని తద్వారా ఆయా భూములను పీపీపీ విధానంలో అభివృద్ధి చేయడం ద్వారా స్థానిక సంస్థలు ఆదాయాన్ని సమకూర్చవచ్చన్నారు. రాబోయే గోదావరి పుష్కరాల నేపథ్యాన్ని దృష్టిలో ఉంచుకుని విస్తృత ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని మంత్రి నారాయణ సూచించారు. పుష్కర యాత్రికుల కోసం విస్తృత పరిచి రహదారుల అభివృద్ధి, ప్రత్యేక మార్గాల ఏర్పాటు, ఘాట్ల వద్ద ఆధునిక సదుపాయాల కల్పన, పారిశుధ్యం మరియు భద్రతా చర్యలు చేపట్టాలన్నారు. అలాగే పీపీపీ విధానంలో హొటల్ మేనేజ్‌మెంట్, రెస్టారెంట్లు, సంబంధిత సేవల కోసం ప్రైవేట్ భాగస్వామ్యాలను ఆహ్వానిస్తున్నట్లు వెల్లడించారు. అధికారులు ఆశావహ దృక్పథంతో సమగ్ర చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి మాట్లాడుతూ, మంత్రి సూచనల మేరకు రుడా పరిధిలో ప్రాథమిక మౌలిక వసతుల అభివృద్ధి ప్రాధాన్యంగా చేపడతామని తెలిపారు. లేఅవుట్ రెగ్యులరైజేషన్ స్కీమ్, బిల్డింగ్ పెనాల్టీ స్కీమ్ ద్వారా వచ్చే నిధులను రహదారులు, మురుగు కాలువలు వంటి పనులకు వినియోగిస్తా మన్నారు. గోదావరి పుష్కరాల దృష్ట్యా యాత్రికుల సౌకర్యం కోసం ఘాట్ల అభివృద్ధి, విస్తృత రహదారులు, పారిశుధ్యం వంటి ఏర్పాట్లు సమయానికి పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. సమీక్షలో రుడా వైస్ ఛైర్మన్, జాయింట్ కలెక్టర్ ఎస్. చిన్న రాముడు, సెక్రటరీ ఎం.వి.ఆర్ సాయిబాబ, చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ జి.వి.ఎస్.ఎన్. మూర్తి, రుడా ప్లానింగ్ ఆఫీసర్ ఎన్.శ్రీనివాస్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణం ప్రకారం ఆస్తి పన్ను ఉండాలి

మొదటిపేజి తరువాయి

పన్ను విధించాలని ఆదేశించారు. కలెక్టర్ పర్యటన నేపథ్యంలో సచివాలయ అడ్మిన్ ఇందుకు పూర్తి బాధ్యత అడ్మిన్ సెక్రటరీలు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు వహించాల్సి ఉంటుందన్నారు. అలాగే సచివాలయాల వారీగా క్షేత్ర స్థాయిలో అనుమతులను అనుసరించి చేపడుతున్న నిర్మాణాల పురోగతిపై రోజు వారి నివేదికలను అందించాలని ఆదేశించారు. గృహాలు, వాణిజ్య సముదాయాలు కు ఇచ్చిన అనుమతులు, అక్కడి నిర్మాణాలు, వాటికి సంబంధించి పన్నులు హేతుబద్ధత విధానంలో ఉన్నాయో లేదా కూడా ఖచ్చితంగా పరిశీలనా చేయడం ముఖ్యం అన్నారు. కలెక్టర్ వెంట అదనపు కమిషనర్ పీవీ రామలింగేశ్వర్, డిప్యూటీ కమిషనర్ ఎస్. వెంకట రమణ, రెవిన్యూ అధికారి సీహెచ్ శ్రీనివాసరావు, సిబ్బంది ఉన్నారు.

# ప్లాస్టర్ ఆఫ్ పారిస్ వద్దు, మట్టి గణపతి ముద్దు









**– డా॥ బి.యి.వి.యల్. నాయుడు**

**కాకినాడ,మేజర్‌న్యూస్ :** స్థానిక సాంబమూర్తినగర్‌లో గల ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలలో ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలను వ్యతిరేకిస్తూ, మట్టి గణపతి విగ్రహాలను గణపతి నవరాత్రుల సందర్భంగా స్థానిక సాంబమూర్తినగర్ పరిసర ప్రాంతాలలో గల ప్రజలకు వితరణ చేశారు. ఈ సందర్భంగా ఆదిత్య డిగ్రీ మరియు పి.జి. కళాశాలల అకడమిక్ డైరక్టర్ డా॥ బి.యి.వి.ఎల్. నాయుడు స్పందిస్తూ ప్లాస్టర్ ఆఫ్ పారిస్, ప్లాస్టిక్ వంటి పదార్థల వలన పర్యావరణానికి ముప్పు వాటిల్లుతుందని, ఈ చిన్న విషయం తెలుసుకుంటే చాలు మట్టి గణపతి కోసం గట్టి సంకల్పం తీసుకోవచ్చు అని తెలియచేశారు. కళాశాల ప్రిన్సిపాల్ కరుణ మాట్లాడుతూ మట్టి గణపతి పూజించి, పర్యావరణాన్ని కాపాడాలని ప్రభుత్వాలు, పలు స్వచ్ఛంద సంస్థలు కూడా చైతన్యం తీసుకురావడానికి తీవ్రంగా కృషిచేస్తున్నాయని, ఈ సందర్భంగా తమ విద్యార్థినులు మట్టి గణపతి విగ్రహాలను ప్రోత్సహించడం అభినందనీయం అని తెలియజేశారు. వాలంటీర్లు స్వయంగా తయారు చేసిన వినాయక ప్రతిమలను కాకినాడ పరిసర ప్రాంత ప్రజలకు వితరణ చేసినట్లు తెలిపారు. కశాళాల వైస్ ప్రిన్సిపాల్ జి.నాగశ్రీకాంత్ మాట్లాడుతూ ఈకార్యక్రమాన్ని చేపట్టిన ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లుమరియు ఎన్.ఎస్.ఎస్.బృందాన్ని అభినందించారు. ఈకార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జి.నాగశ్రీకాంత్, ఎన్.ఎస్.ఎస్.ప్రోగ్రాం ఆఫీసర్స్ సురేఖదేవి,ఫిజికల్ డైరెక్టర్ యన్.సత్యవతి, ఎన్.ఎస్.ఎస్.వాలంటీర్లు, పాల్గొన్నారు.

# నాలుగు మండలాల ప్రజలకు వంద పడకల వైద్యశాల మంజురు అవ్వడం హర్షణీయం - బిజెపి



**ఎటపాక, మేజర్ న్యూస్ :** కూనవరం వి.ఆర్.పురం ఎటపాక చింతూరు మండలాల ప్రజలకు ఎప్పటినుండో ఎదురుచూస్తున్న 100 పడకల ఆసుపత్రి చింతూరుకు మంజూరు అవటం హర్షణీయమని, ఇందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కి, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి వై.సత్యకుమార్ యాదవ్‌కి, స్థానిక ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవికి బిజెపి రాష్ట్ర నాయకులు నోముల రామారావు, జిల్లా మాజీ కార్యదర్శి పాయం వెంకయ్య, జిల్లా కార్యదర్శి మోదుగ పెరమయ్య, బోర్ర కామేశ్వరి, కారం ధారయ్య, అసెంబ్లీ కన్వీనర్ కరక పవన్ కుమార్, కూనవరం మండల అధ్యక్షులు ముత్యాల రాంబాబు, వి.ఆర్.పురం మండల అధ్యక్షులు ఉయిక రత్తయ్య, మండల సెక్రెటరీ నోముల సత్యనారాయణ, సొసైటీ డైరెక్టర్ తుర్లపాటి కృష్ణార్జునరావు, సీనియర్ నాయకులు ఒక ప్రకటనలో వర్షం వ్యక్తం చేశారు. గతంలో పలుమార్లు బిజెపి ప్రతినిధులు వైద్యశాఖ మంత్రి సత్య కుమార్‌కి తెలిపామని, ఇంతకుముందు కూడా చింతూరు, కూనవరం మండలాలు, వి.ఆర్.పురం, ఎటపాక ఆసుపత్రుల అభివృద్ధికి కూడా గత వైద్య మంత్రి కామినేని శ్రీనివాస్ మంజూరు చేశారని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల వాగ్దానాలు సూపర్ సిక్స్ (6)ని అమలు చేయటం హర్షిణీయమన్నారు. ఈ ప్రాంతంలో వైద్య అధికారులు పూర్తి సహకారం ఉంటుందని, భవిష్యత్తులో ఇదే ఆసుపత్రి అన్ని జబ్బులకు అందుబాటులో వైద్యం ఉంటుందని తెలిపారు. పోలవరం నిర్వాసితులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తి న్యాయం చేస్తామని బీజేపీ నాయకులు తెలిపారు.

# అనారోగ్యంతో ఉన్న వి.ఆర్.ఓకు ఫ్లడ్ డ్యూటీ వేసి మరణానికి కారణమైన అధికారులపై చర్యలు తీసుకోవాలి

**– ఆదివాసీ టాప్ టెన్**

**ఎటపాక, మేజర్‌న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం బొజ్జిగుప్ప గ్రామంలో ఆదివారం జరిగిన సమావేశంలో ఆదివాసి టాప్ టెన్ నాయకులు ఉమ్మల దుర్గారెడ్డి మాట్లాడుతూ కూనవరం మండలం చూచిరేవుల గూడెం వి.ఆర్.ఓ. పండా అనోజ్ కుమార్ అనారోగ్యంతో ఉన్నా ఫ్లడ్ డ్యూటీ వేసి మరణానికి కారణమైన కూనవరం తహసిల్దార్‌పై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని అలాగే ఆయన మృతిపై సమగ్ర విచారణ చేసి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పండా అనోజ్ కుమార్ (42) గత నాలుగు రోజుల నుంచి జ్వరంతోనే బాధపడుతన్నా, వాటిని పట్టించుకోకుండా అధికారులు గోదావరి వరద విధులు వెయ్యడం వలన, తీవ్రమైన పని ఒత్తిడి వలన మాత్రమే పండా అనోజ్ కుమార్ మృతి చెందారని, ఇది ముమ్మాటికీ అధికారుల హత్య అని, దీనికి అధికారులు బాధ్యత వహించాలని అన్నారు. విధులు కేటాయించిన పంచాయితీ ఆఫీస్‌లోనే మృతి చెందడం చాలా బాధాకరమని అన్నారు. ప్రభుత్వ ఉన్నత అధికారులు కిందిస్థాయి ఉద్యోగస్తులపైన తీవ్ర ఒత్తిడిని గురి చేయకుండా తగు చర్యలు తీసుకోవాలని, విధులు నిర్వహిస్తున్న



అన్ని శాఖల ఉద్యోగస్తుల పైన కూడా ప్రభుత్వ అధికారులు ఒత్తిడి లేకుండా సమన్వయంతో అధిక పని గంటలు లేకుండా డ్యూటీలు వేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విధి నిర్వహణలో చనిపోయిన పాండా అనోజ్ కుమార్ కుటుంబానికి 50 లక్షల ఎక్స్‌గ్రేసియా చెల్లించాలని, తక్షణమే వారి కుటుంబానికి ఉద్యోగ భద్రత కల్పించి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో తుర్రం అర్జున్, కంగాల కోటేశ్వరరావు, పూనెం శ్రీకాంత్, పూనెం సురేష్, పాయం కృష్ణ, తెల్లం నాగరాజు, సోయం కామేశ్వరరావు, గుండి రమేష్, బాడిసా వెంకటేష్, కోడి శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## 'నేను సైతం'కు మదర్ థెరీసా జాతీయ సేవా పురస్కారం



**రావులపాలెం, మేజర్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా రావులపాలెంకి చెందిన 'నేను సైతం' అసోషియేషన్ సంస్థ మదర్ థెరీసా ఎడ్యుకేషన్ సొసైటీ వారి ప్రతిష్టాత్మకమైన "మదర్ థెరీసా జాతీయ సేవ పురస్కారాన్ని" సిఆర్‌సి లో సిఆర్‌సి రూపశిల్పి విక్టరీ వెంకట్ రెడ్డి, అధ్యక్షులు తాడి నాగ మోహన్ రెడ్డి చేతుల మీదుగా అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ శిల్పి వడి యార్, స్వర్ణాంధ్ర రాంబాబు, ఐ.ఈ.కుమార్, వీరరాఘవ రెడ్డి, వర్మ, నరేష్ కుమార్ రెడ్డి, అంజిరెడ్డి, మదర్ థెరిసా ఎడ్యుకేషన్ సొసైటీ ఫౌండర్ దిడ్ల కిషోర్, ఆశ లు పాల్గొని పీపుల్ వెల్ఫేర్ అసోషియేషన్ చేసిన సేవలను కొనియాడారు.

## ఆదిత్య విద్యార్థిని వి.సూర్యలక్ష్మికి అభినందనలు

**– మెగా డిఎస్సీ-2025 ఫలితాలలో సత్తా చాటిన వి.సూర్యలక్ష్మి**
**– రాష్ట్ర స్థాయిలో 3వ స్థానం మరియు జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం కైవసం**
**– అభినందించిన శిక్షణా సంస్థ డైరెక్టర్ గణేష్**



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** ఇటీవల నిర్వహించిన మెగా డిఎస్సీ-2025 ఫలితాలలో కాకినాడ ఆదిత్య విద్యార్థిని వి.సూర్యలక్ష్మి ఎస్‌జిటి విభాగంలో 94.56మార్కులతో రాష్ట్ర స్థాయిలో 3వ స్థానం మరియు జిల్లాస్థాయిలో ప్రథమ స్థానాన్ని సాధించినందుకు శిక్షణా సంస్థ డైరెక్టర్ డి.ఎన్.గణేష్ అభినందించారు. అద్భుత విజయాన్ని సాధిం చిన ఆదిత్య విద్యాసంస్థల ఛైర్మన్ డా॥ఎన్.శేషారెడ్డి మరియు సెక్రటరీ ఎన్.దీపక్ రెడ్డి అభినందనలు తెలియజేసారు.

# రక్తదానంతో ప్రాణదానం

**– డా.అనంతలక్ష్మి**
**– బ్రహ్మకుమారిలో రక్తదాన శిబిరం**



**కాకినాడ, మేజర్ న్యూస్ :** రక్తదానంతో పలువురికి ప్రాణదానం చేయొచ్చునని అపోలో హాస్పిటల్స్ మత్తు వైద్య నిపుణులు డా.అనంతలక్ష్మి పేర్కొన్నారు. రాజయోగిని ప్రకాశమణి దాది 18వ పుణ్యస్మృతిని పురస్కరించుకొని కాకినాడ రాజాజీ వీధిలోని శాంతిధామ్ భవనంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించే బ్రహ్మకుమారి సంస్థ రక్తదాన శిబిరం చేపట్టడం హర్షణీయమన్నారు. పలువురు రక్తదానానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు.దాది పద్మ మాట్లాడుతూ ప్రజాపిత బ్రహ్మకుమారీస్ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం విశ్వబంధుత్వ దినోత్సవం, రాజయోగిని ప్రకాశమణి దాది 18వ పుణ్యస్మృతిని పురస్కరించుకొని రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఈ నెల 17వ తేదీ నుండి 25వ తేదీ వరకు దేశవ్యాప్తంగాగల 1500 కేంద్రాలలో లక్ష యూనిట్లు సేకరణ లక్ష్యంగా ఈ రక్తదాన శిబిరాలను నిర్వహించామన్నారు. యోగా, ధ్యానం, మానసిక ప్రశాంతత బోధనే కాకుండా, సమాజానికి అత్యవసరమైన సందర్భాల్లో రక్తదాన శిబిరాలు, వైద్య శిబిరాలు, సహజ వైద్య శిక్షణలు, పర్యావరణ పరిరక్షణ వంటి ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ నిజమైన విశ్వబంధుత్వాన్ని చాటుతోందన్నారు. రాజాజీ వీధిలో నిర్వహించిన శిబిరంలో ఎన్టీఆర్ ట్రస్టు సభ్యులు శరత్, అక్షయ్ బృందం రక్తసేకరణ చేయగా సుమారు 50మంది వరకూ రక్తదానం చేశారు. కార్యక్రమంలో అమృత హాస్పిటల్స్ వైద్యులు డా.రాజకుమార్, ఆల్ ఈస్ వెల్ సంస్థ అధ్యక్షుడు కిషోర్, బ్రహ్మకుమారిస్ ప్రతినిధులు శ్రీనివాస్, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# గణేశ పంచరత్న పోటీలకు విశేష స్పందన



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** వినాయక చవితి సందర్భంగా భరద్వాజ సేవా సంఘం ఆధ్వర్యంలో 15 సంవత్సరాలలోపు పిల్లలకు నిర్వహించిన గణేశ పంచరత్న పోటీలకు విశేష స్పందన వచ్చింది. ఆదివారం స్థానిక ఇండియన్ మెడికల్ అసోసియేషన్ భవన ప్రాంగణంలో సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీలను సంఘ అధ్యక్షులు డాక్టర్ ఐ.వి.రావు జ్యోతి ప్రజ్వలన చేసి లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం కార్యదర్శి ముంజులూరి విశ్వేశ్వరరావు మాట్లాడుతూ ఈ పోటీలను రెండు విభాగాలుగా నిర్వహిస్తున్నామని తొలుత జూనియర్స్ విభాగంలో ఐదు నుంచి పదవ సంవత్సరం వరకు సీనియర్స్ విభాగంలో 11నుండి 15వ సంవత్సరం లోపు వరకు ఉంటుందని చెప్పారు .సుమారు 30పాఠశాల నుండి 75 మంది దాకా విద్యార్థిని విద్యార్థులు ఈ పోటీలకు హాజరయ్యారని విశ్వేశ్వర రావు చెప్పారు.అధ్యక్షులు డాక్టర్ ఐ.వి. రావు మాట్లాడుతూ భారతీయ ఇతిహాస పురాణాలకు చెందిన విషయాలు నేటితరంకు పరిచయం చేయడం ద్వారావాటి గొప్పతనాన్ని తెలుసుకో వడానికి ఆస్కారం ఉంటుందన్నారు .అందులో భాగమే మన పండుగలు యొక్క విశిష్టత దానిలోని విషయాలను చిన్నతనం నుండే పిల్లలకు పరిచయం చేయవలసిన బాధ్యత మన అందరి పైన ఉందన్నారు. వినాయక చవితి సందర్భంగా గణేశ పంచరత్న స్తోత్రంపై పోటీలు నిర్వహించడం జరిగిందని చెప్పారు. ఈ పోటీలకు పిల్లల నుండి స్పందన రావడం ఆనందదాయకమని వీరిని ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులకు ప్రత్యేక అభినందనలు అని డాక్టర్‌రావు అన్నారు. న్యాయ నిర్ణయితలుగా సి.ఎస్. సత్యనారాయణ, ఆకొండి సూర్యనారాయణ, వాసుదేవరావు, జానకిరామ్ చౌదరి వ్యవహరించారు. జూనియర్ విభాగంలో విజేతలు ప్రథమ స్థానం శ్రీ చైతన్య స్కూల్‌కి చెందిన భమిడిపాటి లాస్య, ద్వితీయ స్థానం మోహన్ హై స్కూల్‌కి చెందిన జుత్తుక అన్నపూర్ణాదేవి, తృతీయ స్థానం నారాయణ ఈ-టెక్నో స్కూల్‌కి చెందిన కౌశిక్; సీనియర్స్ విభాగంలో ప్రథమ స్థానం ఆదిత్య జూనియర్ కాలేజీకి చెందిన జి.కృష్ణ సంహిత, ద్వితీయ స్థానం అగస్త్య స్కూల్‌కి చెందిన లాస్య, తృతీయ స్థానం లక్ష్య ఇంటర్నేషనల్ స్కూల్‌కి చెందిన వేదిత బహుమతులు కైవసం చేసు కున్నారు. రెండు విభాగాలకు చెందిన 20 మందికి కన్సోలేషన్ బహు మతిని అందజేశారు. పోటీలో పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులు అందరికీ ప్రశంసా పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న అందరికీ భరద్వాజ సేవా సంఘం ఆధ్వర్యంలో చాగంటి కోటేశ్వరరావు దివ్య ఆశీస్సులతో ప్రత్యేకంగా ముద్రించిన శ్రీ వినాయక వ్రతకల్ప పుస్తకము మరియు పర్యావరణ పరిరక్షణకు అధిక ప్రాధాన్యత కల్పిస్తూ తయారుచేసిన వినాయక ప్రతిమలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఇంద్రగంటి శ్రీనివాస్, అయ్యగారి వెంకటేష్, మండలీక శాస్త్రి, సీతారామశాస్త్రి, రంగాభట్ల శ్రీనివాస్ శ్రీనివాస్, లయన్స్ ఎలైట్ క్లబ్ అధ్యక్షులు కందాలం రవి, బులుసు కిషోర్ కుమార్, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## నేడు 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ' నిర్వహణ - ఆర్డీఓ శ్రీరమణి

**పెద్దాపురం రూరల్, మేజర్‌న్యూస్ :** సోమవారం పెద్దాపురం ఆర్డీఓ కార్యాలయంలో ఉదయం 10 గంటల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నిర్వహణ జరుగుతుందని, ఆర్డీఓ కె.శ్రీరమణి తెలిపారు.

కావున డివిజన్‌లోని 11 మండలాల పరిధిలో గల ప్రజలు ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను సద్వినియోగం చేసుకోవలసినదిగా ఆమె తెలిపారు.

# 31న రాజమండ్రిలో రోటరీ డిస్ట్రిక్ట్ మెంబర్‌షిప్ సెమినార్ - పద్దరాజు

**కాకినాడ, మేజర్ న్యూస్ :** రోటరీ డిస్ట్రిక్ట్ మెంబర్షిప్ సెమినార్ ఈనెల 31న రాజమండ్రిలో డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారని రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్ మెంబర్‌షిప్ కమిటీ చైర్ పర్సన్ చోడిశెట్టి పద్దరాజు తెలిపారు. ఈ సమావేశాన్ని రాజమహేంద్రవరం ఐకాన్స్ క్లబ్బు స్పాన్సర్ చేస్తోందని రాజమండ్రి సమీపనున్న దివాన్ చెరువులోని ఎస్‌విపిసి ఫంక్షన్ హాల్లో నిర్వహణకు భారీ ఏర్పాట్లు చేశారని తెలిపారు. ఈ సమావేశానికి కృష్ణాజిల్లా నుండి శ్రీకాకుళం జిల్లా పరిధిలో ఉన్న అన్ని రోటరీ క్లబ్‌కు చెందిన సభ్యులు పాల్గొంటారని రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్ నుండి ప్రెసిడెంట్ డాక్టర్ గోపీనాథ్ సారధ్యంలో అధిక సంఖ్యలో సభ్యులు హాజరవుతున్నట్లు పద్దరాజు ప్రకటించారు. రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్ ప్రత్యేక సమావేశం ప్రెసిడెంట్ డాక్టర్ గోపీనాథ్ అధ్యక్షతన జరిగింది. రోటరీ బ్లడ్ బ్యాంక్ కమిటీ కార్యదర్శి ప్రముఖ సంఘ సేవకులు మాచారెడ్డి సభ్యులుగా ప్రతిపాదించిన రవి సోలార్ ఇంజనీర్స్ సంస్థ అధినేత రవీంద్రనాథ్ రెడ్డికి సభ్యత్వం తాలూకు రోటరీ పిన్నును చోడిశెట్టి పద్దరాజు అందజేసి రోటరీ గోల్డెన్ జూబ్లీలోకి ఆహ్వానించారు.

ఈ సందర్భంగా మాచారెడ్డి మాట్లాడుతూ రవీంద్రనాథ్ రెడ్డి సామాజిక సేవా కార్యక్రమాల నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబడుటమే కాక ఆచరణలోకి పెట్టిన యువకుడని కొనియాడారు. సాఫ్ట్వేర్ రంగంలో ఎంతో అనుభవం సాధించడమే కాక అమెరికా, కెనడా ,యూకే, సౌదీలలో ఉద్యోగ బాధ్యత నిర్వహించి ఎంతో అనుభవాన్ని సంపాదించిన రవీంద్రనాథ్ రెడ్డి మన ప్రాంత ప్రజలకు ఉద్యోగ ఉపాధి కల్పన చేయాలన్న దృక్పథంతో స్వస్థలానికి తిరిగి వచ్చారని మాచిరెడ్డి చెప్పారు. కాకినాడలో రవి సోలార్ ఇంజనీర్ సంస్థ ను ఏర్పాటు చేసి గత మూడు సంవత్సరాలుగా ఈ రంగంలో విశేషమైన కృషి చేశారని వివరిస్తూ రోటరీ వృద్ధాశ్రమంలో ఉన్న సోలార్ ప్యానెల్ మరమ్మత్తుల సమస్య ను



సకాలంలో పరిష్కరించడమే కాక ఉచితంగా సేవలు అందించారని మాచారెడ్డి చెప్పారు. ఆ సమయంలో రోటరీ గోల్డెన్ జూబ్లీ వేదిక ద్వారా ఈ సేవా కార్యక్రమాలను సమాజం కు అందించడం ద్వారా బహుళ ప్రయోజనాలు ప్రజలకు అందుతాయి అని సూచన చేసిన వెంటనే ఆమోదించి క్లబ్‌లో సభ్యులు తీసుకోవడానికి ముందుకొచ్చారని మాచారెడ్డి వివరించారు.క్లబ్ సభ్యత్వం తీసుకున్న రవీంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ అంతర్జాతీయ వేదికగా అందరూ భావించే రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్‌లో తనకు సభ్యత్వం కల్పించిన అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుకుంటూ సేవా కార్యక్రమాల నిర్వహణలో తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని ప్రకటించారు. కార్యక్రమంలో కార్యదర్శి డాక్టర్ ప్రవీణ్ సానా, కోశాధికారి ఉదయ చక్రవర్తితో పాటు పలువురు పాల్గొన్నారు.

## శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానం నందు అన్నదానం - పాల్గొన్న భక్తులు



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానం నందు ఆదివారం దేవస్థాన అసిస్టెంట్ కమీషనర్ కె.విజయలక్ష్మీ ఆధ్వ ర్యంలో అమ్మవారి దర్శనానికి సుదూర ప్రాంతాల నుండి వచ్చు భక్తులకు అన్నప్రసాద వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అమ్మవారిని దర్శించుకుని, అన్నప్రసాదం స్వీకరించారు. వేదపండితులు ఐ.వి.ప్రసాదశర్మ, ఎన్.వి.శాస్త్రి, శంకర శాస్త్రి, ఆసాదులు రాయ రామచంద్రప్రసాద్ (నాని), రాయ విజయ్‌కుమార్, సిబ్బంది వెంకట రమణ, గౌరి, వరహాలు, లోవ, శివ తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతి




**కాకినాడ రూరల్, మేజర్ న్యూస్ :** పర్యావరణం పరిరక్షణ కొరకు వినాయక చవితి సందర్భంగా మన ఊరు మన బాధ్యత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో వినాయకుని మట్టి ప్రతిమలు ఇంద్రపాలెం గ్రామంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రకరకాల రసాయనాలతో కూడిన రంగులు, ఇనుము, నీటిలో కరగని పదార్థాలతో తయారు చేసిన వినాయక ప్రతిమలతో నీరు కలుషితం అవుతుందని, తద్వారా పర్యావరణం పాడవడంతో పాటుగా ప్రజలకు ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని. మట్టి, బంక మట్టితో తయారు చేసిన వినాయకులతో నీరు శుద్ధికావడంతో పాటు నీటిలోని చేపలు, ఇతర ప్రాణులకు ఎలాంటి హాని ఉండదని అందువల్ల ప్రతి ఒక్కరూ మట్టి వినాయకుడిని పూజించాలని మా మన ఊరు మన బాధ్యత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మట్టి గణపతి ప్రతిమలు పంపిణీ చేస్తున్నామని వారు పేర్కొన్నారు.

## రంపచోడవరంను ప్రత్యేక జిల్లాగా ప్రకటించాలి



**రంపచోడవరం,మేజర్‌న్యూస్ :** రంపచోడవరం ఐటీడీఏ కార్యాలయం ఎదురుగా రంపచోడవరంను ప్రత్యేక జిల్లాగా ప్రకటించాలని ఆదివాసీ జనచైతన్య సంక్షేమ సంఘము జిల్లా అధ్యక్షులు వెదుళ్ల లచ్చిరెడ్డి అధ్యక్షతన ఆదివారం ఆదివాసీ నాయకులు సమావేశం ఏర్పాటు చేయటం జరిగింది. ఈ సమావేశానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్టీ సెల్ చైర్మన్ చోళ్ల బొజ్జిరెడ్డి, ప్రజా ప్రతినిధులు, ఆదివాసీ సంఘ నాయకులు, ఆదివాసీ గిరిజనులు అందరు ఐకమత్యంగా ఉద్యమించి రంపచోడవరంను ప్రత్యేక జిల్లాగా ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరారు. రంపచోడవరంను ప్రత్యేక జిల్లాగా ప్రకటించాలని ఆదివాసీ జనచైతన్య సంక్షేమ సంఘము జిల్లా అధ్యక్షులు వెదుళ్ల లచ్చిరెడ్డి అధ్యక్షతన ఆదివాసీలు సమావేశం ఏర్పాటు చేయటం జరిగింది. ఈ సమావేశానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్టీ సెల్ చైర్మన్ చోళ్ల బొజ్జిరెడ్డి, ప్రజా ప్రతినిధులు, ఆదివాసీ సంఘ నాయకులు ఆదివాసీ గిరిజన ముద్దు బిడ్డలు అందరు ఐకమత్యంగా పాల్గొని రంపచోడవరంను ప్రత్యేక జిల్లాగా ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.

# కొత్త ఆదివాసి జిల్లా ప్రకటించే వరకు ఉద్యమం

## జిల్లా సాధన కమిటీ సమావేశం





**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** రంపచోడవరం కేంద్రంగా కారం తమన్న దొర పేరుతో జిల్లా ఏర్పాటు చేసే వరకు ఉద్యమం కొనసాగించాలని ఏపీ ఆదివాసీ జేఏసీ, రంపచోడవరం జిల్లా సాధన కమిటీ ప్రతిధులు నిర్ణయించారు. ఏపీ సీఎం 2014లో ఇచ్చిన హామీ మేరకు రంపచోడవరం నియోజకవర్గం, పోలవరం నియోజకవర్గం ముంపు మండలాలను కలుపుతూ ప్రత్యేక రంపచోడవరం జిల్లా ఏర్పాటు చేయాలని, గిరిజన ప్రాంతాన్ని రాజమండ్రి జిల్లాలో కలిపితే సహించమని ఆదివాసీ నాయకులు ప్రకటించారు. ఈమేరకు ఎస్టీ కమిషన్ చైర్మన్ సోళ్ళ బొజ్జి రెడ్డికు వినతి పత్రాన్ని అందజేశారు.

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం రంపచోడవరం మండల కేంద్రంలోని యు.టి.ఎఫ్ హోమ్‌లో ఏపీ ఆదివాసీ జేఏసీ కోర్ కమిటీ సభ్యులు కంగల శ్రీనివాస్ ఆధ్వర్యంలో రంపచోడవరం కేంద్రంగా కారం తమన్న దొర పేరుతో జిల్లా ఏర్పాటు చేయాలనే అంశంపై ఆదివారం సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఏపీ ఎస్టీ కమిటీ చైర్మన్ సోళ్ళ బొజ్జిరెడ్డి హాజరయ్యారు. ఈ సమావేశంలో పోలవరం నియోజకవర్గం, రంపచోడవరం నియోజకవర్గం ప్రతినిధులతో రంపచోడవరం జిల్లా సాధన కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. రంపచోడవరం జిల్లా సాధన కమిటీ చైర్మన్ గా పల్లాల రాజ్ కుమార్ రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పోలవరం నియోజకవర్గం, రంపచోడవరం నియోజకవర్గం ప్రతినిధులతో జిల్లా సాధన కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

ఈ కార్యక్రమానికి హాజరైన ప్రతినిధులందరూ రంపచోడవరం కేంద్రంగా కారం తమన్న దొర పేరుతో జిల్లా ఏర్పాటు చేయాలని, 2014 నాటి ఏపీ సీఎం హామీ ప్రకారం పోలవరం నియోజకవర్గం, రంపచోడవరం నియోజకవర్గాన్ని కలుపుతూ రంపచోడవరం కేంద్రంగా జిల్లా ప్రకటించాలని డిమాండ్ చేశారు. అనంతరం ఏపి ఎస్టీ కమిటీ చైర్మన్ సోళ్ళ బొజ్జి రెడ్డికి రంపచోడవరం కేంద్రంగా కారం తమన్న దొర పేరుతో జిల్లా ప్రకటించాలని కోరుతూ వినతిపత్రాన్ని అందజేశారు. ఈ ప్రజాభిప్రాయ సేకరణ సమావేశంలో అన్ని ఆదివాసి సంఘాల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు, మహిళలు, యువతీ యువకులు, ఆదివాసీ మేధావులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో రంపచోడవరం కేంద్రంగా కారం తమన్న దొర పేరుతో జిల్లా ప్రకటించాలని ఈరోజు నుండే భవిష్యత్తు కార్యచరణ ప్రకటించడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో ఏపీ ఆదివాసీ జేఏసీ సెంట్రల్ కమిటీ సమన్వయకర్త మడివి నెహ్రూ, తెల్లం శేఖర్, కారం రామన్న దొర, చవలం శుభ కృష్ణ దొర, మడకం వరప్రసాద్ దొర, కర్రీ సన్యాసి రెడ్డి, సార్ల మంగిరెడ్డి, మాజీ సర్పంచ్ వంతు బాలకృష్ణ, మద్దేటి అంజిరెడ్డి, చెదల దినేష్ రెడ్డి, శీలం కృష్ణ, జల్లి నరేష్, దూసరి కనక దుర్గ, సార్ల రమాదేవి సర్పంచ్, మాజీ ఎంపీపీ అన్నం సత్యనారాయణ రెడ్డి, మాజీ జడ్పిటిసి పల్లాల వెంకటరమణారెడ్డి, మద్దేటి జగన్నాథ్ రెడ్డి, లోతా మంగమ్మ, కత్తుల రత్నారెడ్డి, కుండ్ల రామి రెడ్డి, కోండ్ల విజయ్ కుమార్ రెడ్డి, మట్ల కృష్ణారెడ్డి, మణికంఠ, అందాల సూర్య నారాయణరెడ్డి పాల్గొన్నారు.

# సోమవారం యధావిధిగా పీజీఆర్ఎస్ కార్యక్రమం

**– జిల్లా కలెక్టర్ షణ్మోహన్**

**కాకినాడ, మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కారం నిమిత్తం ఏర్పాటు చేయబడిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పీజీఆర్ఎస్) కార్యక్రమం జిల్లా స్థాయిలో ఆగస్టు 25న, సోమవారం కాకినాడ కలెక్టరేట్ గ్రీవెన్స్ హాలులో ఉదయం 10:00 గంటల నుంచి 01:00 గంట వరకు నిర్వహించడం జరుగుతుందని కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి అదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధికారులు అందరూ విధిగా హాజరు కావాలని ఆయన ఆదేశించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పీజీఆర్ఎస్) కార్యక్రమానికి రాలేని అర్జిదారులు, వారి యొక్క అర్జీలను మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్ వెబ్సైట్ నందు నమోదు చేసుకోవచ్చునని కలెక్టర్ తెలిపారు. అర్జీదార్లు వారి యొక్క అర్జీల నమోదు, వాటి యొక్క స్థితి దానికి సంబంధించి సమాచారం తెలుసుకోవాలి అన్నప్పుడు 1100కి నేరుగా కాల్ చేయవచ్చుని కాకినాడ జిల్లా కలెక్టర్ తెలిపారు.

# నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా చేయడమే లక్ష్యం

**– విద్య నోడల్ అధికారి వెంకట్రావు రెడ్డి**



**అనపర్తి, మేజర్ న్యూస్ :** ప్రస్తుత జీవనశైలిలో విద్య ప్రధానమని, విద్య లేని జీవితం కష్టతరమని, జిల్లాలో నిరక్షరాశుల సంఖ్య చాలావరకు తగ్గిందని, జిల్లాలో 2 లక్షల 52 వేలమంది నిరక్షరాస్యులను ఉన్నట్లు సర్వే ద్వారా గుర్తించడం జరిగిందని, నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దరమే లక్ష్యమని జిల్లా వయోజన విద్య నోడల్ అధికారి అనిశెట్టి వెంకట్రావు రెడ్డి అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో మండల అభివృద్ధి అధికారి మండ రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో వాలంటీర్లకు అక్షరాస్యతపై నిర్వహించిన శిక్షణా తరగతులు కార్యక్రమంలో వెంకట్రావు రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెంకట్రావు రెడ్డి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ఉల్లాస్ ,అక్షరాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అక్షరాస్యులుగాతీర్చిదిద్దాలన్న ఉద్దేశంతో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో 79 వేల 528 మంది నిరక్షరాశులకు తొలి దశ అక్షరాసులుగాతీర్చిదిద్దేందుకు చర్యలు చేపట్టినట్టు తెలిపారు. డి ఆర్ డి ఏ 40 వేల మంది, మెప్మ 20,000 వేల మంది, జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా 19,528 మంది నిరక్షరాశులను అక్షరాసులుగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకున్నట్టు తెలిపారు. జిల్లాలో 18 మండలాలల్లో కొవ్వూరు, నిడదవోలు మున్సిపాలిటీలు, రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ పరిధిలో 7,950 మంది వాలంటీర్ల ఎంపిక చేసామన్నారు. సెప్టెంబర్ 8న అంతర్జాతీయ అక్షరాస్య దినోత్సవ రోజున తరగతులు ఏర్పాటు చేయడానికి చర్యలు చేపట్టామన్నారు. సెప్టెంబర్ 8 నుండి మార్చి 2026 వరకు 100 గంటలపాటు నిరక్షరాశుల ఖాళీ సమయాన్ని బట్టి తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి వయోజనులైన వారిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామన్నారు. అక్షరాంధ్ర కార్యక్రమం స్వచ్ఛందంగా నిర్వహిస్తున్నామని, ప్రజా ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల సభ్యులు, ముందుకొచ్చి సహకరించాలని వెంకట్రావు రెడ్డి అన్నారు.

## పాఠంశెట్టి సూర్యచంద్రకు బిజెపిలోకి ఆహ్వానం

**– కార్యకర్తల అభిప్రాయం మేరకు నిర్ణయం**



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో ప్రజాసేవ చేయుటకు భారతీయ జనతా పార్టీలోకి చేరాలని బిజెపి అధినాయకత్వం సూచనల మేరకు కాకినాడ జిల్లా బిజెపి అధ్యక్షులు బిక్కిన విశ్వేశ్వరరావు ఆదివారం బూరుగుపూడిలో పాఠం శెట్టి సూర్యచంద్ర స్వగృహంనకు వచ్చి పార్టీలోకి చేరాలని ఆహ్వానించారని పాటంశెట్టి సూర్యచంద్ర తెలిపారు. కష్ట కాలంలో తన వెన్నంటి ఉండి, తనకు తోడుగా ఉన్న అభిమానులు అందరితో సమావేశం ఏర్పాటు చేసుకొని అందరితో చర్చించి త్వరలో నిర్ణయం తెలియ చేస్తానని సూర్యచంద్ర బిజెపి నాయకులకు తెలిపారు. ఎంతో అభిమానంగా ఇంటికి వచ్చి బిజెపిలో చేరాలని ఆహ్వానించిన నాయకులందరికీ పాటంశెట్టి సూర్యచంద్ర కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు, సూర్యచంద్ర అభిమానులు పాల్గొన్నారు.

## మదర్ థెరిస్సా జాతీయ సేవా పురస్కారం అందుకున్న అమ్మ బ్లడ్ ఆర్గనైజేషన్ రాము

**– అమ్మ బ్లడ్ ఆర్గనైజేషన్‌కు దక్కిన జాతీయ సేవా పురస్కారం**



**పెరవలి, మేజర్ న్యూస్ :** కానూరు గ్రామానికి చెందిన డా.రాముకి సెయింట్ మదర్ థెరిస్సా జాతీయ సేవా పురస్కారంను విశిష్ట అతిథుల సమక్షంలో ఆగస్టు 24వ తేదీ ఆదివారం రావులపాలెంలో సి.ఆర్. సి.ఎ.సి ఫంక్షన్ హాలులో జాతీయ అవార్డును అందుకున్నారు ఈ అవార్డుల కార్యక్రమం మదర్ థెరిస్సా ఎడ్యుకేషన్ సొసైటీ రావులపాలెం చైర్మన్ డా, దిడ్ల కిషోర్ ఆధ్వర్యంలో పలువురు విశిష్ట అతిథులు సమక్షంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో రెండు తెలుగు రాష్ట్రాల నుండి సుమారు 75 మందికి అవార్డులను ప్రధానం చేశామని కిషోర్ తెలిపారు. విశిష్ట అతిథిగా విచ్చేసిన విక్టరీ వెంకట రెడ్డి, గుడివాడ సి.ఐ రమణమ్మ ఇంకా పలువురు సభను ఉద్దేశించి మాట్లాడారు. అమ్మ బ్లడ్ ఆర్గనైజషన్ కి దక్కిన అరుదైన గౌరవం అని అన్నారు.ఈ అవార్డు రావడం చాల సంతోషంగా ఉందని, మరింత సేవా చేయాలని బాధ్యతను పెంచిందన్నారు. అవార్డును ప్రధానం చేసిన కిషోర్ మరియు టీం సభ్యులందరికి కృతజ్ఞతలు తెలిపారు.

# పేకాట రాయుళ్లు అరెస్ట్

**– 10,250 రూపాయలు స్వాధీనం**



**జగ్గంపేట, మేజర్‌న్యూస్ :** ఆదివారం జగ్గంపేట సిఐ వైఆర్‌కె.శ్రీనివాస్‌కు రాబడిన సమాచారం మేరకు జగ్గంపేట ఎస్సై రఘునందన్ రావు తన సిబ్బందితో కలిసి జగ్గంపేట మండలం జే.కొత్తూరు గ్రామ శివారులో పేకాట రాయుళ్లు మీద దాడి చేసి 4 మంది పేకాట రాయుళ్లు ను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి10,250/-రూపాయలు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఎవరైనా కోడిపందాలు గుండాటలు పేకాటలు క్రికెట్ బెట్టింగ్లు, ఆన్లైన్ గేమ్స్ లాంటి జూద క్రీడలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవనీ హెచ్చరించారు.

# గణపతి ఉత్సవ కమిటీలకు నిబంధనలు సూచించిన సిఐ వైఆర్‌కె శ్రీనివాస్



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** గణపతి నవరాత్రి ఉత్సవాల పురస్కరించుకొని కాకినాడ జిల్లా, జగ్గంపేట సి ఐ వై ఆర్ కె శ్రీనివాస్ మీడియాతో మాట్లాడారు. ఉత్సవ కమిటీలకు కొన్ని సూచనలను సూచించారు. గత సంవత్సరం వలే ఈ సంవత్సరం గణపతి పందిళ్లకు ప్రభుత్వానికి చలానాలు కట్టనవసరం లేదని తెలిపారు. కానీ సింగిల్ విండో విధానం ద్వారా ఆన్లైన్లో అనుమతి తీసుకోవలసిన అవసరం ఉంది. ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ, అధికారుల చుట్టూ తిరిగినవసరం లేదని తెలియజేశారు. తప్పనిసరిగా ఆన్లైన్ ద్వారా అనుమతి తీసుకుని వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసుకోవాలని సిఐ అన్నారు. అనుమతి లేకుండా గణపతి విగ్రహాలు ప్రతిష్టించవద్దని సిఐ తెలిపారు. నాలుగు అడుగులు దాటిన విగ్రహాల దగ్గర తప్పనిసరిగా సీసీ కెమెరా పర్యవేక్షణ ఉండాలని అన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ప్రభుత్వం ఇచ్చిన సూచనలను కచ్చితంగా పాటిస్తూ గణపతి ఉత్సవాలు జరుపుకోవాలని ఆయన కోరారు. మండపాలు రోడ్డు రవాణాకు అడ్డంకిగా లేకుండా ఏర్పాటు చేయాలని, అగ్నిమాపక సౌకర్యాలు, త్రాగు నీరు, విద్యుత్ సదుపాయాలు, సురక్షితంగా ఉండాలని తెలిపారు. గణేశుని నిమజ్జనంలో ఊరేగింపులు, శాంతియుతంగా ప్రశాంత వాతావరణంలో నిర్ణీత గడువులో పూర్తి చేయాలన్నారు. డిజె సౌండ్స్, అధిక శబ్దం, మద్యం సేవించడం ర్యాలీలో రౌడీల ప్రవర్తనకు పాల్పడరాదని హెచ్చరించారు. విగ్రహాల నిమజ్జనం కోసం గుర్తించిన చెరువులు, కాలువలను మాత్రమే ఉపయోగించుకోవాలన్నారు. పోలీసుల సూచనలను పాటించాలని విభేదాలు, వివాదాలు రాకుండా ప్రతి ఒక్కరూ పరస్పర గౌరవంతో ఉండాలని,గణపతి ఉత్సవాలు ఆధ్యాత్మికంగా జరుపుకోవాలని సిఐ కోరారు.

## అవార్డులు మరింత బాధ్యతను పెంచుతాయి

**– మథర్ థెరిస్సా సేవా అవార్డు గ్రహీతలు నల్లమిల్లి అర్పణ కుమార్, నల్లా గోవిందు**





**పిఠాపురం, మేజర్ న్యూస్ :** తాము పొందిన అవార్డులు మరింత బాధ్యతను పెంచుతాయని పిఠాపురం పట్టణానికి చెందిన మథర్ థెరిసా జాతీయ సేవా పురస్కార అవార్డు గ్రహీతలు నల్లమిల్లి అర్పణ్ కుమార్, నల్లా గోవిందు అన్నారు. మదర్ థెరిస్సా ఎడ్యుకేషన్ ల్ సొసైటీ ఆధ్వర్యంలో... భారతరత్న సెయింట్ మదర్ థెరిస్సా జయంతి వేడుక మరియు సంస్థ 17వ వార్షికోత్సవం సందర్భంగా వివిధ రంగాలలో సేవలందించిన వారికి ప్రతిభా పురస్కారాలను అందించారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా రావులపాలెంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో... సేవా రంగం నుండి పిఠాపురం పట్టణానికి చెందిన అవార్డు గ్రహీతలు నల్లమిల్లి అర్పణకుమార్, నల్లా గోవిందు లు అవార్డులను అందుకున్నారు. ఈ సందర్భంగా వారు పిఠాపురం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ... అవార్డులు మరింత బాధ్యతను పెంచుతాయని, కరోనా కష్టకాలంలో ప్రజలకు అందించిన సేవలకు మరియు వివిధ సందర్భాలలో సేవా కార్యక్రమాలు చేపట్టినందుకు గాను మదర్ థెరిసా జాతీయ సేవా పురస్కారం లభించడం సంతోషంగా ఉందన్నారు.

# 70 సంవత్సరాలుగా వెదురుబద్దలవినాయకుని కొలుస్తున్న గ్రామస్తులు



**– పూర్వికుల సాంప్రదాయాన్ని కొనసాగిస్తున్న ముత్యాలవారిపాలెం గ్రామస్తులు**

**పెరవలి, మేజర్ న్యూస్ :** ప్రస్తుత కాలంలో ప్లాస్టర్ ఆఫ్ పారిస్ వినాయక ప్రతిమలతో పర్యావరణానికి హాని కలుగుతుందని మట్టి వినాయకులను పూజించాలని సెలబ్రిటీలు పర్యావరణ పరిరక్షకులు అందరూ ప్రజలను చైతన్యవంతం చేస్తున్న సంగతి తెలిసిందే. అయితే గత 70 సంవత్సరాలుగా తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలం ముక్కామల శివారు ముత్యాలవారిపాలెం గ్రామంలో పర్యావరణ పరిరక్షణకై వెదురు బద్దలతో తయారుచేసిన వినాయకుడిని కొలుస్తూ ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలకు దూరంగా ఉంటున్న ముత్యాల వారి పాలెం గ్రామ వినాయక ఉత్సవ కమిటీ వారు ఎందరికో ఆదర్శంగా నిలుస్తున్నారు. తమ పూర్వీకులు తమకు అప్పగించిన సాంప్రదాయాన్ని ఇప్పటి యువకులు కూడా ఆచరిస్తూ ఆర్భాటాలకు పోకుండా ప్రతి సంవత్సరం తమ గ్రామస్తులు కొలిచే వెదురు బద్దల వినాయకుడికి రంగురంగుల కాగితాలతో అలంకరించి పూజించటం ఆనవాయితీగా పెట్టుకున్నారు.

ఈ వెదురు బద్దల వినాయకుడు చెంతనే చిన్న మట్టి విగ్రహాన్ని ఉంచి నవరాత్రి తొమ్మిది రోజులు ఈ రెండు విగ్రహాలకు పూజించి తదుపరి మట్టి వినాయక విగ్రహాన్ని నిమజ్జనం చేయటం వెదురు బద్దల వినాయకుడిని జాగ్రత్తగా స్థానిక రామాలయంలో ఉం చడం ద్వారా తమ గ్రామ సాంప్రదాయాన్ని కాపాడుకుంటూ వస్తున్నారు.

# 'ఆల్ ఈజ్ వెల్' సభ్యులచే జెఎన్‌టియులో పర్యావరణ పరిరక్షణ కార్యక్రమం



**కాకినాడ, మేజర్ న్యూస్ :** స్థానిక జెఎన్‌టియు లో కాకినాడ 'ఆల్ ఈజ్ వెల్' సభ్యులచే పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటడం మరియు అనవసరమైన మొక్కల ను ఏరివేసే క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాలు చేపట్టారు. మరీ ఎక్కువగా పెరిగిపోయన గడ్డి మరియు తుప్పలను గ్రాస్ కట్టర్‌తో శుభ్రం చేసారు.

ఆల్ ఈజ్ వెల్ స్థాపకులు కిషోర్ మాట్లాడుతూ ఒక చెట్టును నాటడం ద్వారా, మీరు మన పిల్లలకు పచ్చని స్థలాన్ని మరియు కల్తీ లేని ఆక్సిజన్‌ను అందించవచ్చుని, స్థానిక మొక్కలతో తోటపనికి కూడా ఇది వర్తిస్తుందని. అవి తక్కువ నిర్వహణను కలిగి ఉండటమే కాకుండా, నీటిని ఆదా చేస్తాయని, కార్బన్ కాలుష్యాన్ని తగ్గిస్తాయని, ఎక్కువ ఎరువులు లేదా పురుగుమందులు అవసరం లేకుండా స్థానిక వన్యప్రాణుల ఆరోగ్యానికి మద్దతు ఇస్తాయని, పర్యావరణ పరిరక్షణ కోసంతపించే ప్రతి ఒక్కరూ మాసంస్థకు ఒక చెట్టును దానం చేయవచ్చని అన్నారు.కాకినాడ ఐడిఎ కార్యదర్శి డా.అడ్డాల మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిశుభ్రంగా ఉంచడానికి అత్యంత ప్రభావవంతమైన మార్గాలు మీ ఆహారాన్ని స్థానికంగా ఎక్కువగా కొనడం లేదా మీరే పెంచుకోవడం, మీ ఆహార వ్యర్థాలను కంపోస్ట్ చేయడం, ఎక్కువగా మొక్కలు నాటడం, కారును తక్కువగా ఉపయోగించడం, నీటిని ఆదా చేయడం, రసాయన వినియోగాన్ని తగ్గించడం, పర్యావరణ సమస్యల గురించి శ్రద్ధ వహించడం మరియు ప్రకృతి తల్లితో మీ స్వంత సంబంధాన్ని పెంపొందించుకోవడం అని అన్నారు.ఈ పర్యావరణ పరిరక్షణ కార్యక్రమంలో రవి వర్మ, రాజేంద్రరెడ్డి, టి.వి.వి.ఎస్.ఎన్. రెడ్డి,స్వామి,కమలాకర్, చక్రధర్, తేజ, రమేష్, బాబి, సూర్య,వినోద్ పాల్గొని శ్రమదానం చేసారు.

## దృఢమైన సంకల్పం ఆలోచన ధ్యానం చేస్తే అద్భుత ఫలితాలు



**పెనుమంట్ర, మేజర్‌న్యూస్ :** దృఢమైన సంకల్పం ఆలోచన ధ్యానం చేస్తే అద్భుత ఫలితాలు సాధించవచ్చునని పిరమిడ్ మాస్టర్ నాగరమ దేవి అన్నారు. ఆదివారం ఉదయం పెనుమంట్రలో భూపతిరాజు శ్రీనివాసరాజు, సాయిగీత దంపతులచే నిర్మించిన బ్రహ్మర్షి పితామహ పత్రీజీ ధ్యానమందిరం వద్ద ఉచిత ధ్యానశిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గన్నవరంకు చెందిన సీనియర్ పిరమిడ్ మాస్టర్ శ్రీమతి నాగరమాదేవి పాల్గొని జ్ఞానబోధ చేసి ధ్యానశిక్షణ ప్రబోధించారు.తీవ్రమైన ధ్యానసాధన ద్వారా మన గత జన్మలను కూడ తెలుసుకోవచ్చని,తాను పత్రీజీ ప్రభోదించిన శ్వాస మీద ధ్యాసను ఎరుకతో గమనించడంవల్ల ఇది సాధ్యమైనదన్నారు, ధ్యానసాధనతో ఆనందమయ జీవితం గడపాలంటే పరస్పర అవగాహనతో పాటు ఇంగితజ్ఞానంతో వ్యవహరించాలని అర్ధమైంది అనితెలిపారు.దుఃఖ రాహిత్య స్థితి పొందాలంటే తోటివారితో మైత్రి భావన కలిగి ఉండాలని తెలియజేసి అందరితో సామూహిక ధ్యానం చేయించారు. నిర్వాహకులు శ్రీమతి నాగ రమాదేవి గారిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో–ఆర్డినేటర్ కె.వి. డి. ప్రసాద్ మాట్లాడుతూ సెప్టెంబర్ 16నుండి 22 వరకు తిరుపతిలో ప్రపంచశాంతి కోసం నిర్వహించే ధ్యానయజ్ఞంకు అందరూ తరలి రావాలని పిలుపు నిచ్చారు. ఈకార్యక్రమంలో భూపతిరాజు రాధ, యం. లక్ష్మి, మౌనిక,పద్మ, ఇందిరాభవాని, నాగధనలక్ష్మి, తులసమ్మ, మధు, పడాల సూర్యనారాయణ రెడ్డి, పార్వతి,సత్యవతి, రమ, సాయి బాబు తదితరులు పాల్గొన్నారు.

## కూలిన వంతెన - పరిశీలించిన విప్ నాయకర్

**మొగల్తూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని జగన్నాధపురం దగ్గర వంతెన కూలిపోయిన ఘటనను ప్రభుత్వ విప్, నరసాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ ఆదివారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వంతెన కారణంగా ప్రజలకు ఎదురవుతున్న సమస్యలను అధికారులతో చర్చించి త్వరితగతిన పునరుద్ధరణ పనులు చేపట్టేలా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. ప్రజల ప్రాణ, ఆస్తి భద్రత కోసం తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖాధికారులకు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన, టిడిపి, బిజెపి నాయకులు, జనసైనికులు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా టీడీపీ అధ్యక్ష పదవికి పెనుమర్తి నామినేషన్ దాఖలు



**ఏలూరు, మేజర్‌న్యూస్:** ఏలూరులో ఆదివారం జిల్లా తెలుగు దేశం పార్టీ సమావేశం క్రాంతి కళ్యాణ మండపంలో నిర్వహి ంచారు.పార్టీ పరిశీలకులు ముగ్గురు హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష పదవికి తొలి నామినేషన్ సమర్పించబడింది. చింతలపూడి నియోజకవర్గం, జంగారెడ్డిగూడెం ప్రాంతానికి చెందిన పెనుమర్తి రామ్‌కుమార్ నామినేషన్ దాఖలు చేశారు. జిల్లా పార్టీ అధ్యక్షులు, ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు, చింతలపూడి శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ సమక్షంలో రాంకుమార్ నామినేషన్ వేశారు. కాగా పార్టీ అంతర్గత ఎన్నికల ప్రక్రియలో ఇది తొలి నామినేషన్ కావడంతో కార్యకర్తల్లో ఉత్సాహం నెలకొంది.

సమావేశం విజయవంతంగా కొనసాగగా, జిల్లావ్యాప్తంగా మరికొంతమంది నామినేషన్ వేసినట్లుగా సమాచారంరాబోయే రోజుల్లో మరిన్ని నామినేషన్లు వెలువడే అవకాశం ఉందని పార్టీ వర్గాలు తెలియజేశాయి.

# ఆక్రమణల చెరలో భూపయ్య కాలువ



**- 20 అడుగుల వెడల్పు ఉండే కాలువ ప్రస్తుతం ఆరు అడుగుల్లో దర్శనం**

**పెరవలి, మేజర్ న్యూస్ :** పెరవలి లాకులు వద్ద నుండి తణుకు గోటేరు మీదుగా సుమారు 4 వేల ఎకరాలకు నీరు అందించే భూపయ్య కాలువ ఆక్రమణల చెరలో చిక్కుకుంది. సుమారు 20 అడుగులు వెడల్పు ఉండే కాలువ ప్రస్తుతం ఆరు అడుగులకు కుచించుకుపోయిందని పెరవలి వాస్తవ్యులు నరేంద్రవరపు సత్యనారాయణ మేజర్ న్యూస్‌కు తెలియ జేశారు. ఆగస్టు 24వ తేదీ ఆదివారం పెరవలిలో మేజర్ న్యూస్‌తో మాట్లాడుతూ ఈ కాలువ ఆక్రమణలో ఇల్లులు నిర్మించుకుని నివసిస్తూ ఉన్నవారికి గతంలో ఇళ్ల స్థలాలు ఇచ్చినప్పటికీ ఇక్కడి నుంచి కొద్దిమంది కదలలేదని కొత్తగా పొందిన ఆ ఇళ్ల స్థలాలు నిరుపయోగంగా ఉంచుకున్నారని వారికి ఇచ్చిన ఇల్ల స్థలాల్లోకి గృహాలు నిర్మించుకుని వారు ఇక్కడి నుండి వెళితే కాలవ ఆక్రమణలు తొలగించి కాలువకు పునర్ వైభవం వస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ఆక్రమణల వల్ల రైతులు పలు ఇబ్బందులు పడుతున్నారని రైతుల ఇబ్బందులు తీరాలంటే కాలువకు పునర్ వైభవం తప్పనిసరి అని ఆయన అన్నారు. కాలువను ఆధునికరించి కాలువ ఒడ్డునే ఉన్న బైపాస్ రోడ్డు పెరవలి పిహెచ్సి నుండి అజ్జరం వెళ్లే రహదారి కి మోక్షం కలుగుతుందని ఆయన అన్నారు. ఈ కాలువను చేర్చి హేమాద్రి రైస్ మిల్లును అక్రమంగా నిర్మించారు అని గతంలో అనేక మంది గ్రామస్తులు రైతులు పలు దఫాలుగా అధికారులకు ప్రజాప్రతినిధులకు కంప్లైంట్ ఇచ్చి ఉన్నారని అయితే ఆ ఫిర్యాదులన్నీ బుట్ట దాఖలా ఐయినాయి అని ఆయన వాపోయారు. నిత్యం ఈ కాలువ గట్టునే ఉన్న రహదారి గుండా వేలాది మంది ప్రయాణిస్తూ ఉంటారని ఈ కాలువను ఆధునికరించి ప్రక్కనే ఉన్న రహదారిని రిపేర్లు చేసి మోక్షం కలిగిస్తే ఎందరో ప్రజలకు ఉపయోగంగా ఉంటుందని ఇప్పటికైనా అధికారులు తమ సమస్యను గుర్తించి నాయకుల దృష్టికి తీసుకువెళ్లి కాలువపై ఆక్రమణలు తొలగించి పక్కనే ఉన్న రహదారికి మోక్షం కలిగించాలని ఆయన కోరుతున్నారు.

# ప్రభుత్వ ఆస్థులు ప్రైవేట్‌పరం చేయడం సమంజసమా..!

**- సిపిఎం డిమాండ్**




**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** ప్రభుత్వాస్తులు ప్రైవేట్ అవ్వడం కోసమేనా ముఖ్యమంత్రి పర్యటన అని, సిపిఎం పార్టీ విమర్శించింది. ఆదివారం పెద్దాపురం పట్టణంలో యాసలపు సూర్యారావు భవనంలో మీడియా సమావేశంలో సిపిఎం జిల్లా కమిటి సభ్యులు నీలపాల సూరిబాబు మాట్లాడుతూ 23వ తేదిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పర్యటన నేపథ్యంలో పెద్దాపురం పట్టణానికి ఏమి లాభం చేకూరిందని ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో కాలంగా వంద పడకల ఏరియా ఆసుపత్రికోసం ఎదురు చూస్తూంటే దానిని ప్రైవేట్ వ్యక్తులతో ప్రైవేట్ వారి చేతులలో పెట్టడమేనని ఆయన విమర్శించారు. మంచినీటి సమస్య మీద ఏలేరు నుండి నీరు అందజేస్తామని సిఎం తెలియజేయడంతో సిఎంకు ధన్యవాదాలు తెలిపారు. 11 గ్రామాల ప్రజలకు ఇచ్చినటువంటి రామేశం మెట్టపై ఇళ్ళ స్థలాలు ఏమి అయ్యాయని, అక్కడ చెత్త నుండి విద్యుత్ తయారుచేసే ప్లాంట్ పెడతామని చెబుతున్నారని, ప్రభుత్వం పరిశీలన చేసారా అని ప్రశ్నించారు. పర్యావరణాన్ని ప్రజల జీవనాన్ని ఇబ్బంది పెట్టే ఫ్యాక్టరీలను అనపర్తి, బిక్కవోలు ప్రాంతాలలో ప్రజలు వ్యతిరేకిస్తే అదే ప్లాంట్‌ను 330 కోట్లతో పెద్దాపురం పరిధిలో పెట్టడం ఏమిటని విమర్శించారు. అలాగే మున్సిపల్ కార్మికులకు, శానిటేషన్ వర్కర్ల జీతాలు పెంచాలన్న సంగతి మరిచారా, అని ఎద్దేవా చేశారు. తదితర అంశాలపై సిపిఎం నాయకులు నీలపాల సూరిబాబు మాట్లాడారు. ప్రజలకోసం ఉపయోగపడే ప్రాజెక్ట్‌లకు, పథకాలకు సిపిఎం పార్టీ మద్దతు తెలుపుతుందని, ప్రజలకు వ్యతిరేకమైన వాటి మీద ప్రజలను సమీకరించుకుని, పోరాటం నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు సిరపురపు శ్రీనివాస్, రొంగల వీర్రాజు, సుబ్బలక్ష్మీ, విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

# సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్ పనితీరుపై కలెక్టర్ ఆగ్రహం



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** మునిసిపల్ కార్పొరేషన్ సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్ పనితీరుపై జిల్లా కలెక్టర్, కమిషనర్ (ఎఫ్.ఎ.సి.) పి.ప్రశాంతి అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆదివారం లూథర్ గిరిలోని ఘన వ్యర్థాల నిర్వహణ కేంద్రాన్ని (సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ సెంటర్) ఆమె ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ క్షేత్ర స్థాయిలో వ్యర్థాల సేకరణ, శుద్ధి, రీసైక్లింగ్, కంపోస్టింగ్ పనుల అమలు పరిస్థితిని పరిశీలించారు. హెల్త్ అధికారుల నుండి ప్రాసెస్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. పర్యావరణ పరిరక్షణ, కాలుష్య నివారణ, వ్యర్థాలను వనరులుగా మార్చడంలో సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ కీలక పాత్ర పోషించాల్సిన అవసరం ఉందని కలెక్టర్ పి. ప్రశాంతి పేర్కొన్నారు. రాజమహేంద్రవరాన్ని స్వచ్ఛ నగరంగా తీర్చిదిద్దేందుకు ప్రజల్లో చైతన్యం పెంపొందించాలని కార్యక్రమాలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ఇంటి వద్ద చెత్త వేరు చేసి అందించడం ప్రతి పౌరుని యొక్క వ్యక్తిగత బాధ్యతగా భావించాలన్నారు. అయితే నగరంలో రోజుకు 160 టన్నుల చెత్త ఉత్పన్నం అవుతున్నా తడి చెత్త, పొడి చెత్త వేరు చేసే ప్రక్రియ సక్రమంగా జరగకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కలెక్టర్ క్షేత్ర స్థాయి పర్యటన నేపథ్యంలో ఏఈ గైర్హాజరీపై తీవ్రంగా స్పందించి షోకాజ్ నోటీసులు ఇవ్వాలని ఆదేశించారు. విధి నిర్వహణలో అలసత్వం ప్రదర్శిస్తే ఏ స్థాయి అధికారి అయినా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ పీవీ రామ లింగేశ్వర్ రావు, డిప్యూటీ కమిషనర్ ఎస్. వెంకట రమణ, ఎస్ఈ ఎమ్‌సీహెచ్ కోటేశ్వరరావు, ఈఈ రీటా, డీఈ కె. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## భక్త జనంతో సోబిల్లిన వాడపల్లి వెంకన్న క్షేత్రం

**- అన్నదాన భవన నిర్మాణానికి విరాళాలు**





**ఆత్రేయపురం,మేజర్‌న్యూస్ :** కోనసీమ తిరుమలగా, కోరిన కోర్కెలు తీర్చే దైవంగా విరాజిల్లుతున్న వాడపల్లి వెంకటేశ్వర స్వామివారి క్షేత్రం ఆదివారం భక్త జనంతో సోబిల్లింది. 7 శనివారాల నోములు నోచుకునే భక్తుల గోవింద నామ స్మరణతో ఆలయ పరిసరాలన్నీ ప్రతిధ్వనించాయి. అన్నదాన భవన నిర్మాణానికి ఏలూరుకు చెందిన ఇరగవరపు వి.యం.ఆర్.టి.రాజు, వెంకట సుష్మ దంపతులు రూ.1,10,116లు; గుంటూరు జిల్లా, తాడేపల్లికి చెందిన దేగల రాంబాబు, కోమల దంపతులు రూ.50,116లు విరాళంగా సమర్పించారు. వీరికి ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి స్వామి చరిత్ర గురించి వివరించారు. ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు సిబ్బంది స్వామివారి చిత్రపటం అందించారు.

## కార్మికులకు అండగా ఉంటా... ఒంటెద్దు స్వామి




**ధవళేశ్వరం, మేజర్ న్యూస్ :** రాజమండ్రి ఈ ఎస్ ఐ హాస్పిటల్ అభివృద్ధి కమిటీ మెంబర్, బిజెపి తూర్పు గోదావరి జిల్లా పూర్వ ఉపాధ్యక్షులు ఒంటెద్దు స్వామి కి రాజమండ్రి = ౧ జ జట్టు సంఘం కార్మికులు,ఝా=ుజ ఝుతీస్త్రశీ కార్మికులు ఘన సన్మానం చేసారు. ఈ సందర్భంగా ఒంటెద్దు స్వామి మాట్లాడుతూ మీ కార్మికులకు ఝూ× సేవలకు సంబంధించిన ఎటువంటి సమస్యలు వచ్చిన అన్ని వేళల నా చేతనైనా సహాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సన్మానం చేసినందుకు కార్మికులు అందరకు ధన్యవాదాలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ాఖ అమీన్, జట్టు సంఘం సభ్యులు బొబ్బిలియ, గాలిదారి గంగరాజు, దీలిప్ కుమార్, అబ్బు, సిరా రవి,వెన్నపు ముత్యాల రావు,గొల్లపల్లి బాలసుబ్రహ్మణ్యం, కోలా సంతోష కుమార్,జగదీష్ కుమార్,అస్వద్ద్, చుక్కా దుర్గా రావు, బిజెపి తూర్పు గోదావరి జిల్లా మాజీ ఉపాధ్యక్షులు కరుటూరి శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.

## వరద ప్రాంతాలలో మాజీ ఎమ్మెల్యే ధనలక్ష్మి పర్యటన



**కూనవరం, మేజర్ న్యూస్ :** కూనవరం మండలంలో వరదకు ముంపు గురైన ఉదయ భాస్కర్ కాలనీలో మాజీ ఎమ్మెల్యే మరియు నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఎన్.ధనలక్ష్మి పర్యటించారు. వరద బాధితులతో మమేకమై వారి కష్టాలు,బాధలు తెలుసుకున్నారు. ఇప్పటివరకు మమ్మల్ని పలకరించడానికి అధికారులు గానీ, నెగ్గిన ఎమ్మెల్యే గాని ఎవరు రాలేదని ముంపు బాధితులు వాపోయారు.

అండగా ఉంటామని అధైర్య పడుద్దని ధనలక్ష్మి వారికి భరోసా ఇచ్చారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున నిత్యవసర వస్తువులు వరద బాధితులకు ధనలక్ష్మి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కూనవరం మండల పార్టీ ప్రెసిడెంట్ ఆలూరు కోటేశ్వరరావు జడ్పిటిసి గుజ్జ విజయ ఎంపీపీ పాయం రంగమ్మ బీసీ సెల్ అధ్యక్షులు మర్యా దాసు చింతూరు జడ్పిటిసి మురళి తదితరులు పాల్గొన్నారు.